122118701

# ప్రబోధ 31

ఆస్తిక బుద్ధిపోయె మరియాదల ధర్మముకి రూపుమాసె బల్
నాస్తిక బుద్ధి హెచ్చెగురువన్నను శ్రద్ధయుపోయె భక్తికిన్
స్వస్తి సనాతనప్రభకు స్వస్తివహించెడి కాలమయ్యెడిన్
నిస్తుల గౌరవాదరణ నేలకు కూలుచువచ్చె విద్యలో.

నహిజ్ఞానేన సదృశం పవిత్ర మిహవిద్యతే. లోకములో విద్యను మించిన మరొకవస్తువు యెందును కానరాదు. స్థూలజగత్తుకు, జీవలోకానికి, మానసిక సీమకు, సాంఘిక జీవితానికి మూలమై ఆధారమై నిత్యసత్యముగావుండిన, పవిత్రమైన దివ్యత్వానికి ప్రత్యక్షస్వరూపమే విద్య. దివ్యమానవ తత్వాన్ని విద్యాదర్పణములో చూడటానికి వీలవుతుంది. సృష్టికే రూపురేఖ లుదిద్దే, కాలాతీతమైన అనగా అన్నికాలములను వర్తించే నిత్యసత్యాన్ని నిరూపించినదే విద్య. దివ్యత్వాన్ని గుర్తించిన మానవుడు సృష్టితో సమాజములో మానవునియందున్న దివ్యశక్తులతో సన్నిహితసంబంధబాంధవ్యము ను కూర్చుకొనుటకెంతైనా అవకాశము వుంటుంది. సృష్టిచే బంధించబడక, సృష్టినే పరిపాలనచేసే శక్తిసామర్థ్యములను విద్యాతత్వము ద్వారా అనుభవించటానికి అవకాశముంటున్నది. అట్టిది వ్యమనస్తత్వమునుండియే సచ్చిదానందము ఆవిర్భవిస్తుంది.

ఈనాటి విద్యప్రకృతినుండి ఆత్మలో నిష్క్రమించటం మాత్రమే తెలుపగలుగు చున్నది. అదికాదు నిజమైన విద్యయొక్క ప్రతిష్ఠత. ఆత్మనుండి ప్రకృతియందు ప్రవేశించటమే ప్రధానమైన లక్ష్యము నిరూపిస్తుంది. జగత్తునందున్న యావత్ మానవజాతి ఒక్క ఈశ్వరకుటుంబ ముగా నిరూపింపచేసినదే విద్య. సమాజమునందున్న దివ్యత్వాన్ని వ్యక్తిద్వారానే అభివ్యక్తముగా వించవలసివస్తుంది. వ్యక్తివల్లనే దివ్యత్వమును పవిత్రమును అనుకూలముగావించుకోవలసి వస్తుంది. కానీయీనాటి విద్యలు కేవలము పట్టములు మాత్రము అందుకోటంతో సమాప్తి అవు తున్నది. తాను ఆర్జించిన విద్యయొక్క తత్వాన్ని జీవితములో సమన్వయముగావించుకొని సంరక్షించుకొని మానవునకు సరైన ఆహ్లాదమును అందించటానికి అవకాశము నందించి నదే విద్య. మనము సమాజమునందే పుట్టి, సమాజమునందే పెరిగి, సమాజమునందే అంత్య మెందుతున్నాము. కనుక సమాజము యొక్క క్షేమమును, సమాజముయొక్క బాధ్యతను మనయొక్క బాధ్యతగా భావించటము అత్యవసరము విద్యాసంస్థయందు.

ఈనాటి విద్యయొక్క ప్రమాణము కేవలము భోగభాగ్యములయొక్క లక్ష్యము నందుమాత్రమే మనము యీదివ్యవిద్యను దుర్వినియోగము గావించుకుంటున్నాము. ఈనాటి

122118702

విద్య కేవలము కొన్ని విధములైన తెలివితేటలను మాత్రమే పెంచుచున్నవి గాని గుణమును యేమాత్రము
అభివృద్ధిగావించుటలేదు. ఈ భోగభాగ్యముల దృష్టిచేతనే అనాదికాలమునుండి సమాజము దివ్యత్వా
న్ని పొందలేకపోవుచున్నది. కనుక మానవత్వము యొక్క దివ్యత్వాన్ని గుర్తింపజేసే పవిత్రత యీ విద్యా
సంస్థలయందే మనకు కనుపించుచున్నది. గురుకులమునందు విద్యను అభ్యసించి గృహస్థాశ్రమము
లో ప్రవేశించుటకు పూర్వము శ్రేయోభిమానులైన గురువులు పిల్లలను దగ్గరకు చేర్చి వారికి హితోప
దేశము చేసే సమావేశమునే స్నాతకోత్సవము అన్నారు. అదియే యీనాడు convocation అనే
పేరుతో మనము అనుభవిస్తున్నాము.

విద్య అనగా పదములకు జ్ఞానమును బోధించటము, అర్థమును బోధించట
ము కానేరదు. పాఠశాలయందు, విద్యాసంస్థలయందు ఆర్జించిన దివ్యజ్ఞానమును సమాజము
లో వినియోగపరచి, తోటి మానవునకు దానిని సరియైన మార్గము నిరూపింపచేయాలి. నిజమైన
విద్యావంతుడు నిజమైన విద్యార్థులు కూడిన ప్రదేశము ప్రశాంతమైన వాతావరణముతో భద్రమైన వాతా
వరణముతో తులతూగాలి. ఈనాటి విద్యార్థులు చేరే ప్రదేశము భయభ్రాంతులతో కూడివుంటున్నది.
శాంతి భద్రతలు అదృశ్యమైపోయాయి. ఇది విద్యయొక్క విశిష్టత కానేరదు. మృదుమధురముగావించు
కోవలసిన హృదయములు యీనాడు విద్యార్థులు పాషాణహృదయులుగా మారిపోతున్నారు. ఇది విద్య
యొక్క లక్షణము కానేరదు. వినయము, విధేయత, సానుభూతి, సహనము, త్యాగము, యింద్రియ
నిగ్రహము యివి విద్యయొక్క విశిష్టతను నిరూపించే గుణములు.

ఈనాడు సాంకేతిక విజ్ఞానశాస్త్రము పెరుగుతూ వచ్చింది. కానీ యిది విచ్ఛిన్నమా
ర్గములో ప్రయాణమవుతున్నది. మానవత్వాన్ని దిన దినమునకు దిగజారింపచేయుచున్నది.
ఈనాటి మానవులయందనేకమంది మేధావంతులు, విజ్ఞానవంతులు వుంటున్నారు. విజ్ఞాన
ముండినంత మాత్రమున ప్రయోజనము లేదు. దానిని సద్వినియోగము చేసే వివేకము కూడను
అత్యవసరము. వివేకములేని విజ్ఞానము, విచక్షణలేని మానవత్వము, మాధుర్యము లేని సంగీత
ము, కృతజ్ఞతలేని స్నేహము, నీతి నిజాయితీ లేని సమాజము ప్రజామన్ననలను అందుకొనలేదు.
కనుక విజ్ఞానముతో పాటు వివేకము కూడను మానవునకు అత్యవసరము. యీ వివేకమునకు
వినయము చాలా అవసరము. విద్యయొసగును వినయంబు అని. కానీ యీనాడు శాస్త్రజ్ఞులు
యనేక విధములైన అద్భుతముల చేత విజయాన్ని సాధిస్తారు. ప్లాస్టిక్సు, ఎలక్ట్రానిక్ కంప్యూటర్సు
లో మహా వ్యూహాతీతమైన అద్భుత విజయాలను సాధిస్తున్నారు. అణుశక్తులతో అనంతయాన
ముతో మానవునకు ఒక విచిత్రము కల్పించే అద్భుతమును నిరూపిస్తూ వస్తున్నారు. అంతరిక్ష
యానములో పలు యనేకరకములైన విజయాన్ని సాధిస్తూ వచ్చారు. ఈ విధముగా మనము విచా
రణ చేసినప్పుడు విజ్ఞానశాస్త్రమనేది విరివిగా అభివృద్ధి చెందుతున్నది. మరొకవైపున చూచిన
రాజకీయ, ఆర్థిక కల్లోలములు, దేశీయ జాతీయ కులమత కల్లోలములు. ప్రాంతీయ దుర

భిమానములు విద్యార్థులయొక్క అల్లకల్లోలములు విచ్ఛిన్నమార్గములో ప్రపంచమంతయు విచ్చలవిడిగా సంచారము చేయుచున్నది. ఈ అల్లకల్లోలములనే స్వేచ్ఛామార్గమునకు అతిముఖ్యమైన మార్గము అనుసరిస్తున్నది. ఈ రెండు విరుద్ధమైన ఫలితములకు మూలకారణమేమిటి. ఒకవైపున వివేకజ్ఞానము విరివిగా పెరగటము, మరొకవైపున లేనిపోని భయభ్రాంతులతో ప్రపంచము అల్లకల్లోలముగావటము యీ విరుద్ధమైన అభివృద్ధికి మూలకారణమేమిటి?

అజ్ఞానము యెంత పెరుగుతున్నదో దానికి జ్ఞానము కూడను తోడుగావుంటున్నది. జ్ఞానము యెంత అభివృద్ధి అవుతుందో, అజ్ఞానము కూడా అంత నీడగా సంచరిస్తూవుంది. ఈ జ్ఞానాజ్ఞానములయొక్క సంయోగమసే దానికి కారణమేమిటి? నైతికంగా ధార్మికముగా మానవుని హృదయము క్రూరంగా మారిపోవుటకు మూలకారణమేమిటి? పూర్వపు అనుభవతలకంటె యీనాటి అనుభూతులు మరింత విచిత్రమైన మార్గమును అనుసరిస్తూవున్నవి. మానవునియందు పూర్వముకంటె యీనాడు దుర్గుణములు, దురాచారములు, క్రూరత్వము కూడను అధికమవుతూవస్తున్నవి. దీనికి కారణము లోతుగా చూచి విచారించిన మానవునియందు పశుత్వము శేషించివుండటమే దీనికి మూలకారణము. లేగుండిన 5,500 సంవత్సరములలోపున 15 వేల యుద్ధములు సంభవించటము యేమి దీనికి కారణం. ఈనాటికి కూడను యీ యుద్ధభయము మానవుని యందు యేమాత్రంకూడను పోలేదు. ఈ యుద్ధముల చేతనే మానవత్వములో వుండిన విశిష్టమైన అభిరుచి దినదినమునకు క్షీణించిపోతోంది. ఈ యుద్ధముల చేత మానవునిలో వుండిన జీవితమంటే విలువలేకుండాపోతున్నది. ఏ నిమిషము యెప్పుడు యే క్షణమో, యే పరిస్థితుల యందు జీవితాన్ని వదలవలసివస్తుందో అనే భయభ్రాంతులచేత తన జీవితప్రమాణము క్రమక్రమేణా ఒక విధమైన భయభ్రాంతులలో కుమిలిపోతున్నాడు. నిజముగా మానవుని యొక్క జీవితప్రమాణములో విసుగుపుట్టటానికి మూలకారణము యుద్ధములే. కేవలము అంతర్యుద్ధములే కాదు, బహిర్యుద్ధములే కాదు చుట్టూ పరిస్థితులయొక్క ప్రభావము కూడను యుద్ధభయముగా పరిణమిస్తూవుంటున్నది.

దినదినమునకు మానవుని యొక్క బుద్ధి స్వార్థమైన రూపాన్ని ధరిస్తూవుంటున్నది. ఈ స్వార్థము, స్వప్రయోజనము వుండినంతవరకు మానవుడు సమాజములో ఆనందాన్ని అందుకోలేడు. అందించలేడు. ఒక సినిమాకు వెళ్ళాలంటే మొదటి సీటు నాకే చిక్కాలి అనే స్వార్థము తో భ్రమిస్తున్నాడు మానవుడు. బస్సులోపల కూడను, క్యూలోపల మొదటి సీటు నాకే లభించాలని ఆశిస్తున్నాడు మానవుడు. ఒక గుంపుఫొటో తీసుకుంటే ఆ ఫొటో లోపల యితరులు యే విధముగా వుండినా పరవాలేదు నా రూపము యెక్కడ అని తన రూపాన్నే దృష్టిలో పెట్టుకుంటున్నాడు. పరీక్షాఫలితములు దినపత్రికలోపల కొన్ని వేల నంబర్లంతా వస్తుంటాయి. ఆ పేపరు

122118704

చూస్తే యెక్కడ చూచినా నెంబర్లుగానే కనిపిస్తుంది. ఇంతమంది ఫ్యాన్ అయినారు కదా అనే ఆనందము యీ వ్యక్తిలో యేమాత్రము ఆవిర్భవించదు. ఇందులో నా నెంబరు యెక్కడ అనే దానిని మాత్రమే దృష్టిలో పెట్టుకుంటాడు. అనగా మానవుడు యీవిధమైన స్వార్థము చేత పరార్థమనేదిగాని, సమాజమనేదిగాని యేమాత్రము కూడను గుర్తించటానికి ప్రయత్నించటం లేదు. స్వార్థము లేక మానవుడు ఒక్కడుగైనా ముందుకు సాగించటం లేదు. ఏది చూసినా, యేది చెప్పినా, యేది తలచినా, యేది అనుభవించినప్పటికి తన స్వార్థమునే దృష్టిలో వుంచుకుంటున్నాడు. ఈ స్వార్థము విద్యార్థులయందు పూర్తిగా నశించిపోవాలి. ఈ విశాలమైన ప్రపంచములో విశాలమైన భావాల్నే మనము పెంచుకోవాలి. కాని దిన దినమునకు సంకుచితమైన భావాలు యీ విద్యార్థులు అభివృద్ధి పరచుకుంటున్నారు. ఇది విద్యయొక్క విశిష్టత కానేరదు. కారణమేమనగా యీ విద్యలో వుండిన భావములు యీవిధమైన మార్పు కలిగిస్తున్నది.

పూర్వము విద్యార్థులు తక్కువగా వుండేవారు. విద్యాబోధన అధికముగా వుండేది. ఈనాడు విద్యార్థులు అధికము బోధలు తక్కువ. కారణమేమనగా అందరు విద్యార్థులుగానే రూపొందాలని ప్రయత్నిస్తున్నారు. కానీ విద్యార్థులుగా కళాశాలలో ప్రవేశిస్తున్నారు. విషయార్థులుగా మారిపోతున్నారు. ఈనాడు విద్యయందు పవిత్రమైన స్వేచ్ఛ మాత్రము కనుపించటం లేదు. విద్యార్థుల యొక్క మనస్సు క్షణమైన కూడను స్థిరముగా వుండటం లేదు. ఈ చంచలత్వములో కూడిన మనసులో విద్యనభ్యసించటానికి తగిన కృషి సల్పటం చాలా కష్టంగా వుంటుంది. దీనికి తగినట్లుగా ప్రభుత్వము కూడను ప్రోత్సాహములందించటం లేదు. భారతదేశము స్వాతంత్ర్యము పొందిన సమయమునందు నిరక్షరాస్యులు ముప్పై కోట్లు వుండేటువంటివారు. స్వాతంత్ర్యము వచ్చిన తరువాత 1982-83 లోపల నలభై నాల్గు కోట్లు విద్యలేనివారుగా పెరిగిపోయారు. ఈ నిరక్షరాస్యుల సంఖ్య దిన దినమునకు పెరిగిపోవుచున్నదే గాని తరగటం లేదు. ఇదే విధముగా పెరిగిపోతూ వచ్చిన 2000 సంవత్సరమునకు ఏభై కోట్లుగా పెరగటానికి అవకాశముంటుండాది. విద్యార్థులు పెరిగిపోతున్నారు. విద్యాసంస్థలు కూడను పెరిగిపోతున్నవి. కాని నిరక్షరాస్యుల సంఖ్య కూడను పెరుగుతూనే వున్నది. దీనికి కారణమేమనగా ప్రవేశించిన విద్యార్థులు మొదటి, రెండు మూడు క్లాసుల నుంచియే విసర్జించుకుంటూ పోతున్నారు. విద్యార్థులు విద్యాసంస్థలు వదలిపోతున్నారు. ఈనాటి విద్యయందు వారికి యేమాత్రము అభిరుచి అభివృద్ధి కావటం లేదు.

కారణమేమనగా విద్యార్థులు వుంటులేటే అధ్యాపకులు లేరు. అధ్యాపకులు వుంటే విద్యార్థులు వుండరు. ఏదో కొన్ని రకముల్లైన ఆకర్షణలు పెట్టి, విద్యార్థులను విద్యాసంస్థలలో ప్రవేశింపచేసుకుంటున్నారే గాని, విద్యాకర్షణ అనేటువంటిది వారియందు పూర్తి శూన్యమై వుంటున్నాది. కారణమేమనగా ప్రభుత్వము పంచవర్ష ప్రణాళికయందు ఏడు శాతము ధనమును విభజించారు. ఇది ఆరవ ప్రణాళికయందు మూడున్నర శాతము వుంది. కనుక

విద్యాసంస్థలందు నల్లబల్లలకు, సుద్దముక్కలకు డబ్బులేకుండాపోతుండాది. యూనివర్సిటీల్లో వుండిన వైస్ చాన్సలర్ల పరిస్థితులు కూడను దినదినమునకు దిగజారిపోతున్నాయి. U.G.C చుట్టూ తిరిగి తిరిగి సరైన డబ్బు సకాలమునకు రాకపోటంచేత యూపాధ్యాయుల గోలను సహించుకోలేక ఉపకులపతులు కూడను చాలా విరక్తితో జీవితాన్ని విరమించుకోటానికి ప్రయత్నిస్తున్నారు.

ఈ విధమైన సమస్యలు విద్యారంగములో విరివిగా పెరిగిపోతున్నాయి. దీనికి కారణమేమనగా విద్యాసంస్థ ప్రభుత్వములో యేమాత్రము సంబంధము వుండకుండా వుండాలి. అప్పుడే విద్య సరిపోతుంది. పూర్వము సరస్వతీదేవికి యీ ప్రభుత్వబంధన అనే సంకెళ్లు వుండేవి కావు. ఈనాడు ఆ సరస్వతిని కూడను ప్రభుత్వమనే సంకెళ్లతో బంధించివేశారు. కనుక యీ సరస్వతికి స్వేచ్ఛావిహారము చేసే స్వాతంత్ర్యము లేకపోయింది. ఈనాడు యే పిల్లవానిని అడిగినా యేమి చేస్తున్నావు అంటే చదువుకొంటున్నాను అని చక్కని పదము వుచ్చరిస్తున్నాడు యీ పిల్లవాడు. చదువుకొంటున్నాను డబ్బిచ్చి కొంటున్నాను. ఏ ప్రవేటు ప్రైమరీ స్కూలుకి పోయినా కూడను మొదటి తరగతికి రెండు వేలు, రెండవ తరగతికి మూడు వేలు, యీ విధముగా డబ్బును చెల్లించుకోలేక చాలామంది విరమించుకుంటున్నారు.

ఈ విధముగా యీ విద్యను అభ్యసించి, దీనివల్ల జగత్తుకు గలిగే వుపకారము యేమిటో అర్థము కావటంలేదు. భౌతికముగా, ధార్మికముగా, వైజ్ఞానికముగా, ఆర్థికముగా దానిని స్వయముగా అర్థము చేసుకొనే శక్తి లేక దానిని సరైన విచారణ చేసే శక్తిగాని యీ విద్యార్థులకు శూన్యమైపోయింది. ప్రాచీనకాలమందు వుండిన మహర్షుల యొక్క తత్త్వములు సత్యం వద. యీనాటి పరిస్థితుల ప్రభావము సత్యం వధ. ఆనాడు సత్యము పలకమని బోధిస్తే యీనాడు సత్యమును చంపుతూ వున్నారు. నిత్యజీవితములో మానవునకు యెదురయ్యే సమస్యలు దానిని యెదుర్కోటానికి తగినంత బలమును, దానిని యెదురుతీయటానికి సవాళ్లు అందించే శక్తి సామర్థ్యములు విద్యలో యేమాత్రము కూడను కనుపించటంలేదు. కనుక నేవిద్యారంగమనేది దినదినమునకు అవిద్యగా మారిపోతున్నాది. ఇలాంటి పరిస్థితులందు విద్యార్థుల యొక్క దోషము యేమాత్రము కనుపించటములేదు.

నిజముగా విద్యార్థులు పవిత్రమైన సమాజమునందు ప్రవేశించి దానికి తగిన సేవను సల్పటానికి తగిన కృషి సల్పాలి. తల్లిదండ్రులు అనేక కష్టములకు గురై యనేక విద్యలు నేర్పించి యింతటి వున్నతస్థాయికి గొని వచ్చిన తల్లిదండ్రులకు యేమాత్రము కూడను కృతజ్ఞత నందించటంలేదు. కేవలము విద్యాపట్టము నందుకొని అదేదో ఒక విజయమనే పాత్రనుగా ధరించి ప్రతి ఆఫీసుకును ఉద్యోగం ఉద్యోగం అని చిక్కమెత్తే తలవ్రాత వీరియందు అధికంగా అయిపోతుండాది. తన కాళ్లమీద తాను నిల్చే స్వశక్తిని మనము సంపాదించుకోవాలి. స్వయంకృషిలో ఏల తనయొక్క శీలాన్ని అభివృద్ధి గావించుకోవాలి. ముఖ్యముగా విద్యావంతులు సుశీలురు

కావాలి. కర్మ యందు ప్రవేశించి కర్మవీరుడు కావాలి. మతాభిమానము కంటె దేశాభిమానము
అధికముగా మనము విశ్వసించాలి. ఈనాడు విద్యార్థులకు కావలసిన రెండే రెండు నేత్రములు అవే
National character, Individual character. జాతీయతా గుణము, వ్యక్తిగత శీలము
ఈనాటి మానవుడు తాను Rights కి మాత్రమే fight చేస్తున్నాడు. అనగా తనకు యీ ఉద్యోగ
ము లభించాలి తనకు యీ అధికారమున్నది అనే దానికింద మాత్రమే జగడము వేస్తున్నాడు
గానీ బాధ్యతలను గుర్తించే చిత్తములు యెక్కడా కనుపించటంలేదు. ఈనాటి విశ్వవిద్యా
లయములన్నికూడను పట్టభద్రులను గావించే కర్మాగారములుగా తయారైనాయి. ఇంత
మాత్రము చేతనే విద్య కానేరదు. ఈ విద్యయందు వివేకము అభివృద్ధిపరచుకొని దేశాభిమా
నము చేత సమాజములో మనము సేవలు చేయటానికి ప్రయత్నించాలి. ఇది నా మాతృదే
శమనే అభిమానమే లేకపోతే వాడు నిజముగా మానవుడే కాదు. జననీ జన్మభూమిశ్చ అని తన
కన్నతల్లిని, యీ మాతృభూమిని రెండింటిని రెండు నేత్రములుగా మనము విశ్వసించాలి.

ఇది నాదు మాతృదేశము
ఇది నాదు మాతృభాషని
ఎదగొట్టి నుడువ నేరని
బదికిన జీవి పీనుంగె

అన్నారు. కనుక మాతృదేశము యొక్క అభిమానము ప్రతివ్యక్తికి అత్యవసరము. అలాంటి అభిమాన
మును కోల్పోయి విదేశాభిమానమును అధికముగా ప్రేమిస్తున్నారు. దేనిని మనము ద్వేషించనక్క
రలేదు. కాని తనదేశాన్ని తాను వరించటం చాలా అవసరం. ఏ దేశము వారు ఆ దేశము యొక్క
దీనిని భ్రమించటం కాని, ఆశించటంగానీ, విశ్వసించటంగానీ సరైన ధర్మము. కానీ అట్లుకాక తన
దేశాన్ని విస్మరించి, విదేశాన్ని విశ్వసించి మానవత్వాన్ని కోల్పోటము యిది సరైన విద్యాలక్షణము కాదు.

ఈనాటి విద్యావిధానమునందు యనేకవిధములైన నైతిక భౌతిక ధార్మిక
ఆధ్యాత్మిక, వైజ్ఞానిక సంపదను అమితముగా సమత్వముగావించే విద్యను మనము యీనాడు
అభివృద్ధిగావించాలి. అనేకత్వమునందున్న యేకత్వమును గుర్తించటానికి ప్రయత్నించాలి.
ఇలాంటి తత్వమును మనము యేనాడు కూడను ప్రయత్నపూర్వకముగా సాధించటానికి పూను
కోలేదు. విద్యార్థులారా! కేవలం మీరు డిగ్రీ తీసుకున్నంత మాత్రమున ప్రయోజనము లేదు. ఈ
డిగ్రీతోపాటు general knowledge, commonsense develop చేసుకోవాలి. మనము చది
విన చదువునకును సంస్కారమునకు చాలా వ్యత్యాసము వుంటున్నది. చదువులేని సంస్కారముగానీ
సంస్కారము లేని చదువుగాని ప్రయోజనము లేదు. ఈ చదువు, సంస్కారము నెగిటివ్, పాజిటివ్
వంటిది. ఈ రెండింటి యొక్క యేకత్వము చేతనే మానవత్వము దివ్యత్వాన్ని పొందుతుంది.

తైత్తరీయ ఉపనిషత్తునందు మాతృదేవో భవ, పితృదేవో భవ, ఆచార్యదేవో భవ

అతిథి దేవోభవ. అందరియందుకూడను దైవత్వాన్ని విశ్వసించమని బోధిస్తూవచ్చింది. కానీతల్లితండ్రులనుగౌరవించటంలేదు. గురువులనువిశ్వసించటములేదు. దైవభక్తి అసలేలేదు. తనపైనతనకే నమ్మకములేదు. Self confidence లేనివాడు Self satisfaction యేరీతిగాఅందుకోగలడు. Self satisfaction లేనివాడు Self sacrifice యెట్లాచేయగలడు. Self sacrifice చేయలేనివాడు Self realisation యెట్లాపొందగలడు. పునాదిలేనిగోడలు, గోడలులేనికప్పు, కప్పులేనియింటిలోమనమునివాసముచేస్తున్నాము. మనకుయేమాత్రముఆధారములేదు. ఆత్మవిశ్వాసమునుకూడను కోల్పోతున్నాడు యీనాటిమానవుడు. క్షణాక్షణముకూడను మతిభ్రమణముగావించుకొనుచున్నాడుమానవుడు. ఇలాంటిసందేహములను మనముదూరముచేయాలి. విశ్వాసమునుపెంచుకోవాలి. దివ్యత్వాన్నిగ్రహించాలి. ఇలాంటి తత్వములోపల మానవత్వమనేవిద్యనుమనముఅభ్యసించాలి. కనుక యీనాటిచదువుకేవలము పొట్టకూటికోసంకాకూడదు. కేవలముఒకజీవితాన్నిపోషించుకొని ఆదర్శవంతమైన జీవితాన్ని అందించేవ్యక్తిగా తయారుకావాలి.

పొట్టకోసం విద్యకాదని
ప్రజ్ఞకోసం చదువుకొమ్మని
చదువు మర్మం తెలిసినట్టి
సత్యరూపుడే నిత్యగురువు
ప్రేమతత్వం ప్రబోధించి
మమత సమతనుపొందుపరచి
మానవత్వం తెలిపినట్టి
ప్రేమరూపుడె సత్యగురువు.

ఇలాంటి మమతను, సమత్వాన్ని సరైన మార్గములో అందించేగురువులుమనకుయీనాడుఅత్యవసరము. కానీసమతమమతలుయీనాడు యెక్కడకూడనుకనుపించటంలేదు. తనసోదరులనుకూడను తను సరైనరీతిలోప్రేమించటంలేదు. brother అనేదానితత్వముయేమిటి. తోటిమానవులందరుకూడ మన బ్రదర్స్. కారణమేమనగా అందరు భగవంతునిబిడ్డలే. ఆభగవంతునిబిడ్డలైనప్రతివారుకూడను సోదరసోదరీమణులే. దీనినిపురస్కరించుకొనియే జీసస్ కూడచెప్పాడు. All are one my dear son be alike to everyone అన్నాడు. మనము యీవిధమైనతత్వాన్ని, విశాలమైనభావాన్నియేమాత్రముప్రయత్నపూర్వకముగాసాధించటంలేదు. రావాలంటేరాత్రోపేతేదా. కావాలంటేకరుణ్రే రాదా అన్నాడు. కనుక మీరుచెయ్యాలంటేయెంతైనాచేయవచ్చు. ఎన్నోచేయరానిపనులయందు అప్రయత్నముగామీరు విజయాన్నిసాధిస్తున్నారు. కానీచేయవలసినపనియేమిటో దానియందుశ్రద్ధను అభివృద్ధిపరచటంలేదు. కనుక చేయవలసినపనులను మనము చక్కగానిత్యానిత్యవిషయపరిశీలనయేది

సత్యము, యేదిఅసత్యము, ఏదిచేయ తగినది, యేంది చేయతగనిది అనే discrimination power అదే మనయందున్న బుద్ధి. ఇట్టిపవిత్రమైన బుద్ధిని యీనాడు మనము అభివృద్ధిపరచుకోవాలి. దీనినే గాంధీ కూడా చెప్పాడు, సబ్ కో సమ్మతి దే భగవాన్. అందరికి మంచిబుద్ధి కావాలని. ఈనాడు మనము క్రొత్త మతము ను అభివృద్ధిపరచనక్కరలేదు. కొత్త విద్యావిధానమును మనము పోషించనక్కరలేదు. కొత్తసమాజమును సృష్టించుకోనక్కరలేదు. మంచిపవిత్రమైనమనోహృదయములు కల్గినస్త్రీపురుషులు యీనాడు అత్యవసరము. పవిత్రమైనమనోహృదయులు యీనాడు కావాలి. ఈనాడు సంభవించిన సమస్యలు పరిష్కారము చేయుటానికి యేవిధములైనప్రయత్నములు చేసినా ప్రయోజనము వుండదు. మారవలసింది మనిషి కాదు. మనసు మారాలి. యీవిధమైనమనసుమారక మనిషి మారితే ప్రయోజనము యేమిటి? మనమనస్తత్వాన్ని మనము యీనాడు సరైన అదుపులో వుంచుకోవాలి. మనసును స్వేచ్ఛగా వదలిపెడుతున్నారు. మనసుయొక్క బాధలను మనము యేమాత్రము ఫాలో చెయ్యరాదు. కారణమేమనగా మనసు అస్తవ్యస్తముగా పరుగెత్తిపోతుంటాది. దానికి ఒక హద్దులేదు.

మనసునాధారముగ గొన్న మానవుండు
పశువుకంటెను హీనమైపతనమగును
బుద్ధినాధారముగ గొన్న బుధజనుండు
పశుపతిగ మారునని పల్కె పర్తివిభుడు.

బుద్ధినాధారము చేసుకోవాలి. ఏదైనా ఒక పనిని చెయ్యాలని మనసు భ్రమించిన తక్షణమే ఆపనిలో మనము ప్రవేశించకూడదు. బుద్ధికి అప్పచెప్పాలి. అప్పుడు బుద్ధి యిది మంచిదా చెడ్డదా, యిప్పుడు చేయవచ్చునా చేయకూడదా అనే విచారణసలుపుతుంది. ఆవిచారణయందు నిర్ణయమైనతరువాత మనము పనిలో ప్రవేశించాలి. బుద్ధివుండి ప్రయోజనమేమిటి యీ discrimination గా చేయకుండాపోతే. ఇదివుండియు యేమాత్రము ప్రయోజనములేదు. అడవిలో మల్లెలు పూసి యేమి ఫలము? పంజరములో చిలుక కులికేమి ఫలము? బుద్ధివుండి కూడను వినియోగము చేయకపోతే బుద్ధివుండి ప్రయోజనమేమిటి? కనుక మనము బుద్ధిని సరైనమార్గములో ప్రవేశింపజేసి ఆదర్శవంతమైన విద్యార్థిగా రూపొందాలి.

అందరిని గౌరవించాలి. ఇతరులను ప్రేమించాలి. సరైనస్థితిలో మనజీవితాన్ని ఆదర్శముగా నిరూపించాలి. స్వార్థము స్వప్రయోజనము మనలో యేమాత్రము వుండరాదు. మనము సమాజములో వుంటున్నాము. సమాజము బాగుంటేనే మనము బాగుంటాము. సమాజములేకపోతే మనబ్రతుకు అంతమాత్రమే అవుతుంది. కనుక నీ మంచిచెడ్డలంతయు సమాజములోనే ఆధారపడి వుంటున్నాది. కనుక మనము నిరంతరము సమాజము యొక్క క్షేమాన్ని సమాజము యొక్క అభివృద్ధిని ఆశిస్తూ వుండాలి. ఇదియే విశాలమైన హృదయము. ఈ పవిత్రమైన

122118709

భావాలను దినదినము విద్యార్థుల యొక్క హృదయమునందు అభివృద్ధిగావాలి. మనకుమేలుచేసిన వారికికృతజ్ఞతనందించాలి: నావృద్ధ్యశ్రమము ఉపయోగించని, ప్రవేశపెట్టని జ్ఞానము యెంతవుండిన దానికంటె అజ్ఞానముతో జీవితమును గడపటమే చాలావుత్తమమని చెప్పవచ్చు. దీనికొక చిన్నగాధ వుంటుండాది. పడవేసేగుజ్జుముకంటే గాడిదమేలన్నారు. కనుక యీనాటివిద్యలన్నిస ద్వినియోగపర చుకొనే విజ్ఞానమే కనుక లేకపోతే విద్యలులేకపోవటమే మంచిది.

చదువులన్నియు చదివి చాలవివేకియై
మదినితన్నెరుగడు మందమతుడు
ఎంతచదువుచదివి యెరీతినున్నను
హీనుడవగుణంబు మానలేడు.
తరచిచదువుచదవ తర్కవాదమె కాని
పూర్ణజ్ఞానమెపుడు పొందలేడు
చదువులన్నియుచదివి చావంగనేటికి
చావులేని చదువుచదువవలయు
ఎం.ఏ.లు బియ్యేలు యేర్పడి జదివియు
పేరుగాంచిన పెద్దవారలైన
సంపదలుండియు సద్ధ్యానపరులౌచు
పుడమికీర్తినిగన్న పుణ్యులైన
ఆయురారోగ్యములనవరతంబుండి
పరిపూర్ణబలులగు వారలైన
జపములు తపములు సతతంబు సేయుచు
వేదంబులను నేర్చు విప్రులైన
సాటిరారు గుణవంతులకే నాటికైనా.

మంచిగుణములులేక ముక్తియేరీతిగా లభిస్తుంది? గుణములను మంచిగా పెంచుకోవాలి. కానీ యీనాడు గుణములన్ని అథోగతిలో పెట్టి గుడ్డలు మాత్రం మార్చుకుంటున్నాము మనము. తెల్లవస్త్రములు ధరించిన హృదయములు తెల్లగానే వుంటుండాలి; కారణమేమనగా అంతర్బాహ్యశుభ్రతత్వమే వ్యాప్తనారాయణస్థితి. వేసుకొనేది మంచి పరిశుద్ధమైన వస్త్రములు. లోపలచూస్తే మాలిన్యమైన గుణములు. గుణమున్నచోటనేస్థలమైంది. కనుక యీనాడు మనము గుణవంతులుగా తయారుకావాలి. ఆగుణాన్ని పెంచుకోటానికి తగిన ప్రయత్నము వుంటుండాలి. నీతినతి అంటే యేమిటి సక్రైన నడతనే నీతి. నడతలేని నతి యెట్లావస్తుంది. నీతిలేని జాతి కోతికంటె పాడు అన్నారు. సొసైటీలో మనము నీతిమంతులుగా నిల్వాలి. బాధితులైనవారి చెంతకు చేరి వారిబాధలు నివారణ

122118710

చేసే సహాయమైన సేవలు కూడను మనము చెయ్యాలి. సేవను మించిన భక్తి, జ్ఞానము మరొకటి లేదు. నీవు ఉద్యోగము చేయకపోయినా ఫరవాలేదు. సొసైటీలోనే నీవు ప్రవేశించి సొసైటీ సేవలో నీవు పాల్గొను. అబు బెన్ యెడమ్ కథ మీకు తెలుసును. అతను నిరంతరము సమాజసేవ చేసేవాడు. అట్టివారినే దైవము ప్రేమిస్తాడు. నిరంతరము కేవలము లోడింగు, అన్‌లోడింగు తినటం కూర్చోటం యిది సోమరత్వాన్ని పెంచుతుంది. మానవత్వాన్ని దూరము చేస్తుంది. దానవత్వములో ప్రవేశింపచేస్తుంది. దేహమిచ్చినందుకు పరోపకారములోపల మనము యీ శరీరాన్ని అంకితము గావించాలి. ఈ విధమైన సేవలలో మనము పాల్గొన్నప్పుడే యీ విద్య పవిత్రమైనదనిల అనుభవించినవారమౌతాము.

ఈనాడు దేశము యొక్క పరిస్థితులు యే విధమైన రీతిలో వున్నాయో మీకు తెలియనిది కాదు. భగవత్ నామస్మరణ మనకు చాలా ఆధారము. ఒక చిన్న ఉదాహరణము యీనాడు విద్యార్థులు గుర్తించవలసినది. ఒక వస్తువు వున్నదా లేదా అని, మంచిదా కాదా అని చెప్పాలంటే మొట్టమొదట ఆ వస్తువు యొక్క విషయాన్ని చక్కగా విచారించాలి. లేని వస్తువు వున్నదని చెప్పటములో యే మాత్రము అర్థముండదు. వున్న వస్తువును లేదని చెప్పటంలో కూడను యే మాత్రం ఆధారము వుండదు. అయితే వున్న దానిని లేదనటము, లేని దానిని వున్నదనటము యివి అర్థము లేని పదములు. ఇది ఒక టంబ్లరు. దీనికొక రూపనామములున్నాయి. ఇప్పుడు యిక్కడ టంబ్లరు వుందా అంటే లేదని చెప్పవచ్చును. కాని లేదని చెప్పటానికి యీ టంబ్లరు యొక్క విషయము మనకు తెలిసివుండాలి కదా. యిప్పుడు యీ టంబ్లరు అక్కడ పెట్టినప్పుడు యీ టంబ్లరు వుంది అని నీవు చెప్పగలవు. నీవు వుందని చెప్పటానికి లేదని చెప్పటానికి మొట్టమొదట యీ టంబ్లరు తత్వాన్ని నీవు గుర్తించి వుండాలి. అదే విధముగనే దేవుడు వున్నాడు లేక లేడని చెప్పటానికి దేవుని విషయము నీకు తెలిసి వుంటేనే లేడు అని చెప్పటానికి వీలవుతుంది. కనుక దేవుడు లేడు అనే దాంట్లో కూడను దేవుడున్నట్లుగానే వుండాలి. కారణమేమనగా దేవుడనే విషయము తెలిసినప్పుడే కదా అక్కడ లేడు అని చెప్పటానికి. లేకపోతే యెవడు లేడని చెప్పటానికి వీలవుతుంది. ఉన్నవాడు అక్కడ లేకుండా పోవచ్చును. తనకు లేకయున్న తన తత్వమెరుగడు, తనకు లేకయున్న మనకు లేడా? ఉన్నదానినే లేదంటున్నారు. లేదు ఉన్నదనేది తెలిసిన తత్వమే గాని తెలియని తత్వం కాదు. ఈ ఆధునిక విద్యయందు యింగ్లీషులో కూడా చెప్పవచ్చును. There is no God అంటాము. There is మొదలు వచ్చింది. no God తరువాత వచ్చింది. కనుక వున్న దానినే లేదంటున్నాడే గాని లేని దానిని లేదంటానికి యే మాత్రము అధికారము లేదతనికి. లేని దానిని లేదని చెప్పటములో అర్థమే లేదు కదా. తాను చూడని దానిని తాను అనుభవించని దానిని లేదని గాని వుందని గాని చెప్పటానికి అధికారమే లేదు. కనుక పవిత్రమైన దివ్య తత్వానికి మనము చేరాలనుకుంటే నిజమైన భగవత్ తత్వాన్ని మనము అభివృద్ధి పరచుకోవాలి.

ఈనాడు నీతి నిజాయితీలు మనలో అభివృద్ధి గావలంటే ఒక్క ఆధ్యాత్మి

క మార్గమునందు తప్పు అన్య మార్గమునందు మనకు యిది లభించదు. మన దృష్టి మన భావము కూడను పవిత్రమైన తత్వముపైన ఆధారపడి వుంటుండాలి. పశువుగా వుండిన యెద్దు భగవత్ చింతన చేసి భగవత్ దృష్టి చేత నందిగా మారిపోయింది. కోతి నిరంతరము నామస్మరణ చేయుటం వల్ల పూజనీయమైన హనుమంతునిగా మారిపోయాడు. రాక్షసుడైన ప్రహ్లాదుడు దైవస్వరూపుడుగా మారిపోయాడు. కనుక యిలాంటి రాతి నాతిగా మారినప్పుడు, పశువు దైవముగా మారినప్పుడు, పక్షి దైవముగా మారినప్పుడు మానవుడు మానవుడుగా యెందుకూ మారటానికి వీలుపడదు. మానవులలో వున్న వికార బుద్ధులే దీనికి కారణం కానీ యదార్థమైన దైవత్వము కాదు. ప్రతి ఒక్క విచారమునకుగాని మంచికిగాని చెడ్డకుగాని మానవుని యొక్క మనసే కారణము. ఈ మనసు మనకు యెవరైనా చెడ్డవారనుకుంటే అది చెడ్డగానే విశ్వసిస్తుంది. వాడు చెడ్డవాడైనప్పటికి తనకు యిష్టముగా వుంటే వానిని మంచివానిగానే నిరూపిస్తుంది. ఈ రెండు కూడను యిష్టాయిష్టములలో చేరినవే కానీ ఆ వ్యక్తి యొక్క మంచి చెడ్డలు కావు. కలిమి కల్గిన నాడు కైలాసపతినైన కూడను ధిక్కరిస్తాడు మానవుడు. ఒకరికొకరు సన్నిహిత సంబంధ బాంధవ్యముండినప్పుడు యెలాంటివైనకూడను మనము మంచిగా భావిస్తాము. అందులో యేమైనా భిన్నభావము యేర్పడినప్పుడు మంచి కూడను చెడ్డగానే భావిస్తాము. కనుక మన యిష్టాయిష్టములతో వుంటున్నది యిదంతా. కనుక యిష్టములు నిరంతరము కూడను పవిత్రమైనవిగా నిరూపించాలి. విద్యార్థులారా! కేవలము విద్యావిషయములందు మాత్రమే మనము ప్రత్యేకమైన మార్గమును అనుసరించక, నిత్యజీవితములోపల, సామాజికమైన వృత్తిలోపల, సహజ భావాలను కూడను ఆచరించే విధములో వుపయోగించుకోవాలి. కనుక మన నిత్యజీవితాన్ని వుపయోగవంతమైన జీవితముగను, ఆదర్శవంతమైన జీవితముగను, పవిత్రమైన జీవితముగను, విద్యకు తగిన వివేకమును అనుగ్రహించుకొని తద్వారా మన జీవితము సార్థకము గావించుకోవాలి. త్వరలోపలనే ప్రాచీన సాంప్రదాయములతో కూడిన భారతీయ సంస్కృతిని పునరుద్ధరింపచేయటానికి విద్యార్థులందరు కంకణము కట్టుకొని, సమాజసేవలో పాల్గొని, మన Institute యొక్క అభివృద్ధిని కూడను, దాని ఆశయాల్ని కూడను యావత్ భారతదేశమందు అభివృద్ధి గావించటానికి, ప్రచార ప్రబోధలు సల్పటానికి విద్యార్థులు కంకణము కట్టుకోవాలని నేను ఆశిస్తూ ఆశీర్వదిస్తూ పుట్టిన మొదలు తల్లిదండ్రులను గౌరవించి నీ blood, నీ food, నీ head వారి gift గా భావించి మనము వారిని కృతజ్ఞతగా చూచుకోవాలి. ప్రసన్నులనుగావించాలి.

MY DEAR BOYS

You are flowers in God's garden
You are stars in God's sky
You must love flowers and stars

122/187/2

You are wonderful of the god's world
You must posses head of Shankara
You must posses heart of Buddha
You must posses hands of Janaka maharaja
Then you are Perfect Man.